www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 19 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

జోరుగా నామినేషన్లు

పార్లమెంట్‌కు నాలుగు, అసెంబ్లీకి 17 నామినేషన్లు దాఖలు

వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు ఇస్తున్న టిడిపి కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల పర్వం జోరందుకుంది. మొదటి రోజైన గురువారం పార్లమెంట్ స్థానాలకు నాలుగు, శాసనసభ స్థానాలకు 17 నామినేషన్లను దాఖలు చేశారు. కడప పార్లమెంట్ అభ్యర్థులుగా టిడిపి తరుపున చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ తరుపున షేక్ చాన్‌బాషా, రాజంపేట పార్లమెంట్‌కు వైసిపి అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి తరుపున ఆయన తల్లి స్వర్ణలత, ఇండిపెండెంట్ అభ్యర్థి మాదా రాజా నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తే కడప అసెంబ్లీకి జాతీయ చేనేత ఐక్య వేదిక పార్టీ తరుపున అవ్వారు మల్లికార్జున, అన్నా కాంగ్రెస్ తరుపున షేక్ మహబూబ్‌బాషా, ఇండిపెండెంట్‌గా మధురభారతం వెంకటసుధీర్ కుమార్, మైదుకూరుకు వైసిపి తరుపున శెట్టిపల్లి రఘురామిరెడ్డి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ మహబూబ్‌బాషా, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీయ్యపురెడ్డి రఘురామిరెడ్డి, ప్రొద్దుటూరులో సమాజ్‌వాదీ పార్టీ తరుపున కందింట పెద్దన్న, జమ్మలమడుగుకు ఇండపెండెంట్‌గా అల్లెప్రభావతి, బిజెపి తరుపున చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణ నామినేషన్లు 2లో

నామినేషన్ దాఖలు చేస్తున్న వైసిపి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి

ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాధరెడ్డి

భారీగా బంగారం, వెండి పట్టివేత

సుమారు రూ. 5 కోట్లు విలువ ఉంటుందని అధికారుల అంచనా

ప్రజాశక్తి - బద్వేలు/గోపవరం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కడప, నెల్లూరు జిల్లాల సరిహద్దు వద్దనున్న పిపి కుంట చెక్ పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా బొలెరో వాహనంలో 7.6 కిలోల బంగారు, 11.26 కిలోల వెండి ఆభరణాలను పట్టుకున్నారు. వాటికి ఎలాంటి అనుమతులు, రషీదు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామని బద్వేల్ రూరల్ సిఐ విక్రమ్ సింహా పేర్కొన్నారు. పట్టుబడిన ఆభరణాల వాహనాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్, రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసి ఆదాయపు పన్ను అధికారులకు అప్పగించామని చెప్పారు. ఆభరణాల ఖరీదు సుమారు రూ. 5 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ నడుస్తున్నందున అధిక మొత్తంలో డబ్బు, మద్యం, బంగారు ఆభరణాలు రవాణా చేయకూడదని తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ రవికుమార్, పిపి యాదవ్, సిద్ధారెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన నగలను చూపిస్తున్న పోలీసులు

శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి

- ఒకరు మృతి
- 8 మందికి గాయాలు

3లో

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
-జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

8లో


2లో

హంస వాహనంపై

కోదండరాముడు

జోరుగా నామినేషన్లు..

(మొదటిపేజీ తరువాయి) దాఖలు చేశారు. బద్వేలు, పులివెందుల, కమలాపురం అసెంబ్లీలకు నామినేషన్లు దాఖలు కాలేదు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట అసెంబ్లీకి వైసిపి తరుపున ఆకేపాటి అమరనాథరెడ్డి, రైల్వేకోడూరులో కొరముట్ల శ్రీనివాసులు, తంబళ్లపల్లిలో ద్వారకనాథరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. టిడిపి తరుపున మదనపల్లిలో షాజహాన్‌బాషా, పీలేరులో నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి కేసుల వివరాలను పరిశీలిస్తే సుమారు ఏడు రకాల కేసులు నమోదు చేసినప్పటికీ ఏఒక్కటి ఛార్జీషీటు వేయలేదు. ఆస్తుల, నగదు వివరాలను పరిశీలిస్తే రూ.రెండు లక్షల నగదు, భూములు మార్కెట్ విలువ ప్రకారం రూ.62.17 లక్షల ఉన్నట్లు చూపించారు. ఎల్ఐసి పాలసీల రూపంలో రూ.9, 60, 266 లక్షలు చూపించడం గమనార్హం. ఆయన సతీమణి చదిపిరాళ్ల జ్యోతి నగదు రూ.20 వేలు బ్యాంకుల సేవింగ్స్ రూ.85,88,025 లక్షలు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రాజంపేట వైసిపి అభ్యర్థి ఆకేపాటి అమర నాథరెడ్డి ఆస్తుల వివరాలను పరిశీలిస్తే రూ.49.79 లక్షలు విలువ కలిగిన ఆస్తులు, నిర్మాణ దశలో ఉన్న ఆస్తులు రూ.1,25,21 లక్షలు విలువ కలిగిన ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.



ఉచిత శిక్షణ కరపత్రం ఆవిష్కరిస్తున్న డిఇఒ అనురాధ

చిత్రలేఖనం శిక్షణ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

చిత్రలేఖనం, అభ్యుదయ గీతాల శిక్షణ కరపత్ర జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ గురువారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప బాలోత్సవ కమిటీచే ఈ నెల 24 నుంచి మే 10 వ తేదీ వరకు నిర్వహించే ఉచిత శిక్షణను విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. బాలోత్సవం నాయకులు విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి నాగమునిరెడ్డి మాట్లాడుతూ చదువులతో ఇంతకాలం కుస్తీలు పట్టిన పిల్లలకు ఆటవిడుపు అని, పిల్లల మనోవికాసానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ వేసవిలో నిర్వహించే ఈ శిక్షణ ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొనేవారు పేర్లను 9441035961, 9642488205, 9849496545 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెంకట్రమ రాజు, వెంకటేశ్వర్లు, సుందరయ్య, మున్నీరు, ఉషాతులసి, సుబ్బారెడ్డి హాజరయ్యారు.

బాసట హోమ్‌కు కూలర్, ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని బాసట చేస్తున్న సేవల్ని నగరానికి చెందిన శ్రీ రియాజ్ ద్వారా తెలుసుకున్న చిల్లీస్ హోటల్ అధినేత సందీప్ పుట్టినరోజు సందర్భంగా హోమ్ పిల్లల సేవార్థం రూ. 20 వేలు విలువచేసే కూలర్, రెండు ఫ్యాన్లు రియాజ్ ద్వారా అందజేశారు. భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దాతలు, బాసట ప్రతినిధులు పాల్గొన్నారు. నాగ శ్రియాంష్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. బాసట చేస్తున్న కార్యక్రమాలకి సహకరిస్తున్న దాతల కి ఎం. బాలాజీ రావు, డి. ఏ. కార్తీక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చెన్నూరు

కొత్త గాంధీ నగర్ చెందిన బిర్రు రత్నం అమ్మమ్మ మరణించడం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు, నాగులారపు బాబు, లేవాకు రాజేష్ బాబు గాంధీ నగర్ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని గురువారం జిల్లా అధికార ప్రతినిధి గుమ్మ రాజేంద్రనాథ్ రెడ్డి తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందించి అంత్యక్రియలకు పోచమరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

హంస వాహనంపై కోదండరాముడు

ప్రజాశక్తి -ఒంటిమిట్ట

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం రాత్రి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు నిర్వహించారు. కేరళ వాయిద్యాలు, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా నిర్వహించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామివారు వేణుగానాలంకారంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 నుండి ఆలయంలో స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించనున్నారు.ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఒలు నటేష్‌బాబు, ప్రశాంతి, సూపరింటెండెంట్లు హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి - కడప

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాకు నియమించిన వ్యయ పరిశీలకులు గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం బుధవారం సాయంత్రం జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కె.ఎస్.సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లోని అన్ని విభాగాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ఎలెక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, ఎక్స్‌పెండెచర్ మానిటరింగ్ సెల్, సీజర్స్, సువిధ, గ్రీవిన్స్ అండ్ రిడ్రెసల్ సెల్ మొదలైన విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. కంట్రోల్ రూమ్ సేవలపై ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

యువతకు స్ఫూర్తి రామాయణం : 'మూల'

ప్రజాశక్తి - కడప అర్బన్

యువతకు స్ఫూర్తినింపడానికి రామాయణ కథ కంటే మంచి నీతి గ్రంథం మరొకటి లేదని మల్లికార్జున రెడ్డి అన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానాలు- హిందూ ధార్మిక సంస్థలు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట కోదండ రామస్వామి వారి శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి 'రామాయణం - జాతికి సందేశం'అనే అంశంపై మాట్లాడారు. రామాయణం ఒక పురాణ కథ కాదని, అది మరే పుస్తకానికి లేనంత ప్రజాభిమానాన్ని పొంది వేలాది సంవత్సరాలుగా హైందవ సమాజంలో సభ్యులందరి పూజలను అందుకుంటూ వస్తున్న మహోత్తర ఇతిహాసమని అన్నారు. కార్యక్రమంలో ఆచార్య తప్పట రామప్రసాద్‌రెడ్డి ఒంటిమిట్ట రామాలయం- ప్రాశస్త్యం, గంగనపల్లి వెంకటరమణ హనుమత్ సందేశం, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి రామలక్ష్మణుల భాతృ ప్రేమ, యలమర్తి మధుసూదన శ్రీకృష్ణ లీలలు, కొత్తపల్లి నరసింహులు రామాయణం- రామరాజ్యం -లోకా జగన్నాథశాస్త్రి సుందరకాండలపైన ప్రసంగించారు.

రెండు శతాబ్దాల నాటి వారసత్వ సంపద భద్రం

చర్చిలో పురాతన దీపాల గుత్తి (శ్యాండ్లియర్)

ప్రజాశక్తి - కడప అర్బన్

200 సంవత్సరాల నాటి వారసత్వ సంపదను భద్రంగా కాపాడటం వెనుక చర్చి నిర్వాహకుల కృషి ఎంతైనా ఉందని, వారంతా అభినందనీయమని భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి తెలిపారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం, పురావస్తు పరిరక్షణ దినోత్సవాల సందర్భంగా గురువారం ఆయన బృందం నగరంలోని తొలి చర్చి, తొలి మసీదు, తొలి దేవాలయంతోపాటు ఇతర పురాతన భవనాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాత రిమ్స్ వద్దగల కాంగ్రిగేషనల్ టౌన్ చర్చిని సందర్శించారు. అత్యంత ఆధు నికంగా కనిపిస్తున్న ఆ చర్చి గురించి నిర్వా హకులు వివరిస్తూ ఇది 200 సంవత్సరాల కిందట నాటిదని, నాటి దైవ సేవకులు భద్రంగా నిర్మించారని, నాటి నుంచి తాము ఈ భవనాన్ని ఎప్పటికప్పుడూ రక్షించు కునేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అసలు భవనం నిర్మాణంలో ఎక్కడా మార్పు లు, మరమ్మతులు చేయకుండా దానిపైనే ఆధునికంగా కనిపించేలా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ సందర్భంగా వారు చర్చి పురాతన ఫోటోలను చూపించారు. అందులో వంద సంవత్సరాల కిందటి నాటి దీపాల గుత్తి (శ్యాండ్లియర్) నేటికీ కొత్తగా కనిపిస్తుండడంతో ఆశ్చర్యపోయారు. అనంతరం నగరంలో తొలి మసీదుగా భావిస్తున్న మజ్జిద్‌ను, బ్రాహ్మణవీధిలోని తొలి ఆలయంగా భావిస్తున్న ఆంజనేయస్వామి ఆలయాన్ని కూడా దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఇంటాక్ ప్రతినిధులు కొండూరు జనార్ధన రాజు, గౌరీశంకర్, రాఘవేంద్రవర్మ, కోటేశ్వరరావులు ఈ భవనాల చిత్రాలను సేకరించారు. ఈ వివరాలను ఢిల్లీలోని ప్రధాన కార్యాలయానికి పంపనున్నట్లు చిన్నపరెడ్డి తెలిపారు.

మే11న జాతీయ లోక్ అదాలత్

కడప : జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తెలిపారు.మరింత సమాచారం కోసం 08562- 258622, 244622, kadapa.dcourts.gov.indlsakdp@gmail.comలో సంప్రదించాలన్నారు.

మంగళగిరిలో లోకేష్ గెలుపు ఖాయం : టిడిపి

కడప అర్బన్ : మంగళగిరిలో లోకేష్ గెలుపు ఖాయమని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. గురువారం పాత బస్టాండ్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి ప్రజలు ఆయనను సొంత కుటుంబ సభ్యునిగా చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రతి వ్యక్తి గుండెల్లో లోకేష్ బాబు చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగే విధంగా ప్రత్యేక నియోజకవర్గంగా ఆయన నాయకత్వంలో నిర్మాణం కాబోతుందని తెలిపారు.

టిడిపిలోకి మాజీ ఎంపిపి

ప్రజాశక్తి- కడప అర్బన్

రవీంద్ర నగర్‌కు చెందిన మాజీ మండలాధ్యక్షులు మల్లికార్జున గురువారం టిడిపిలో చేరారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. ఆయనతో పాటు స్థానికంగా ఉన్నసుమారు 200 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి కండువా కప్పుకున్నాయి. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళీ కృష్ణా మాట్లాడుతూ గతంలో సంభవించిన బుగ్గవంక వరదల కారణంగా రవీంద్రనగర్‌కు తీవ్ర నష్టం వాటిల్లితే అప్పటి కడప ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ ఖలీల్ బాషా మానవత్వంని ప్రదర్శించి సుమారు 3, 500 మంది నిరుపేదలకు కడప బైపాస్ రోడ్డు వద్ద ఇంటి స్థలాల్ని మంజూరు చేయించారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సుమారు రూ.70 కోట్లతో లింగంపల్లి వద్ద ఆనకట్టల నిర్మాణానికి నిధులు మంజూరు కాగా వైసిపి నాయకులు అడ్డుకుని టెండర్లు జరగకుండా చేసి పైశాచిక ఆనందం పొందారన్నారు. అది పూర్తయి వుంటే ఈ వేసవి కాలంలో కడప ప్రజలకు తాగునీటి కష్టాలు ఉండేవి కాదన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, దుర్గాప్రసాద్, సుబ్బారెడ్డి, రెడ్డయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఉల్లంఘనలపై వెంటనే తెలియజేయాలి

ప్రజాశక్తి - కడప

సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్లను మభ్యపెట్టే చర్యలతో పాటు ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘించే అంశాలపై వెంటనే తమదృష్టికి తీసుకురావాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కె.ఎస్, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలపై సమాచారం అందినా, నగదు, మద్యం తదితర ఓటర్లను మభ్యపెట్టే వస్తువుల పంపిణీ జరిగినా, అక్రమంగా రవాణా జరిగినా, మరేయితర ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగినా వెంటనే 8712644921, 8712644922,8712644923కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

పది మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గాలివీడు

అక్రమంగా పది మద్యం బాటిళ్లు కలిగిన వ్యక్తిని అరెస్టు చేసి బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. గ్రామపంచాయతీ పరిధిలోని గంగ బోయిన వడ్డేపల్లికు చెందిన బత్తల మల్లికార్జున వద్ద అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉన్నాడని సమాచారం అందిందని పేర్కొన్నారు. తన సిబ్బందితో దాడులు చేసి అతని అరెస్టు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

వెంకటశివ(ఫైల్ ఫోటో)

మండలంలోని ఎగువ గొట్టివీడు కస్పాకు చెందిన బెడదూరి వెంకటశి(23) కనిపించడం లేదని అతని తల్లి ఆదిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట ప్రసాద్ తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి వెంకట్ శివ కనిపించడం లేదని మతిస్థిమితం లేక ఉండేవాడని చెప్పా రు. అతని కోసం చుట్టు పక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినా కనిపించలేదని తెలిపారు. గురువారం అతని తల్లి ఆదిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భార్య, కుమారుడి చేతిలో వ్యక్తి హతం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

భర్త వేధింపులు భరించలేక కుమారుడితో భర్తను హత్యచేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని కోటావూరు పంచాయతీ, చవటగుంటపల్లిలో నివాసముంటున్న వెంకటరమణ అతని భార్య రెడ్డమ్మ ఇద్దరూ తరచుగా గొడవపడేవారని అన్నారు. బుధవారం రెడ్డమ్మ భర్తతో గొడవ పడలేక ఎలాగైనా అతని అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశ్యంతో తమ కుమారుడు గంగాధరతో చీరతో వెంకటరమణ గొంతు బిగించి హత్య చేశారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సూర్యనారాయణ తెలిపారు.

తహశీల్దార్‌గా శ్రీనివాసులు బాధ్యతలు

ప్రజాశక్తి-గాలివీడు

గాలివీడు తహశీల్దార్‌గా ఎం.శ్రీనివాసులు గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల కలెక్టరేట్‌లో పనిచేస్తూ అక్కడి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. మండలంలో ప్రజలందరికీ అందుబాటులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తన వృత్తి ధర్మాన్ని పాటిస్తానని అన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR.
O.E.P. No.13/2019
O.S. No. 109/2017.
BETWEEN:
S. Venkatappa Naidu (Died) and others.
...D.H.RS/PLAINTIFFS.
AND
K. Chendra Babu and others
...J.D.RS/DEFENDANTS.
NOTICE TO J.D.R No. 3:
Y. Pushpa, W/o Y. Ravi, Hindu, aged about 28 years, cultivation, residing at K.Kandulavaripalle village and post, Chitvelu Mandal, Kadapa District. ...J.D.R No.3
Please take notice that, the above case was filed by the DHR's against you for recovery of amount in the above court and same is posted on: 22.04.2024. Hence both of you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date: 22.04.2024
SRI. G. RAJA REDDY, B.Com, LL.B.
SRI. P.KUMARVEL, B.Com, LL.B.
ADVOCATES. TIRUPATI/PUTTUR
CELL NO.9441304099,7989323277

తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు

బేకరీలో తనిఖీలు చేస్తున్న తూనికలు, కొలతలశాఖ అధికారులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

తూనికలు కొలతలు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉండాలని అన్నమయ్య జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ రమేష్ కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం నిమ్మనపల్లి మండలంలో వివిధ రకాల దుకాణాలలోని తూనికలు కొలతలను, వస్తువుల ప్యాకింగ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తూనికల, కొలతల యంత్రాలు ఉండాలని అన్నారు. నిమ్మనపల్లిలో ఎలక్ట్రానిక్ తూనికల యంత్రాలు, మెకానికల్ తూనికల యంత్రాలు తనిఖీ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ దుకా ణాలను, పలు బేకరీలలో, ఇతర దుకాణాలలో తనిఖీలు చేసి వస్తువుల పరి మాణాలను, ప్యాకింగ్‌లను, తూనికల యంత్రాలను పరి శీలించినట్లు పేర్కొన్నారు. నిమ్మనపల్లిలోని బేకరీలలో వస్తు వుల ప్యాకింగ్ లలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వస్తువు తయారీ, మన్నిక కాలం, కొలతలు, వస్తువు తయారీ చేయటానికి ఉపయోగించిన వస్తువుల వివరాలు వంటి వివరాలు లేవని, తూని కలలో కొంతమేర వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించామని అన్నారు. మొదట తప్పిదంలో భాగంగా వీటిని సరిదిద్దుకోవాలని దు కాణాల యజమానులకు హెచ్చరించినట్లు తెలిపారు. మరోసారి ఇలాగే కొనసాగితే భారీ జరిమానాలను విధిస్తామని చెప్పారు. ప్రజలు ఎటువంటి దుకాణంలోనైనా తూనికలు, కొలతలలో మా ర్పులు వస్తే, వివరాలతో కూడిన ప్యాకింగ్‌లు లేకపోతే వెంటనే లీగల్ మెట్రాలజీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

టిడిపికే మా మద్దతు : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి రాయచోటి

టిడిపి అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ భవన్‌లో గురువారం రాజకీయ నిర్ణయ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాయచోటి, రాజంపేట రెండు నియోజకవర్గాల ఎంఆర్‌పిఎస్ కోర్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొని వారి అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు మాట్లాడుతూ కమిటీ అభిప్రాయాల మేరకు ఈ సాధారణ ఎన్నికలలో ఎస్‌పి వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని, ఎస్‌సిలలో 59 ఉపకులాలకు సమన్యాయం చేస్తానని హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాటలు గౌరవించి మాదిగల ఓట్లు తెలుగుదేశం పార్టీకి వేసి గెలిపించాలని వారు జాతికి పిలుపునిచ్చారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు ఉన్న 27 పథకాలను రద్దుచేసి అభివృద్ధికి అడ్డుగా మారిందని వాపోయారు. పేరుకే మూడు ఎస్‌సి కార్పొరేషన్లు పెట్టి ఒక్క పైసా నిధులు కేటాయించకుండా మోసం చేసిందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి అన్యాయం చేసిందన్నారు. ఎటువంటి లోన్లు లేకుండాచేసి స్వయం ఉపాధికి దూరంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల పట్ల చిన్నచూపుతో దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు చేసి అరాచకాలు సృష్టించి ఎందరో దళితుల ప్రాణాలను బలి కొన్నారు అన్నారు. డాక్టర్ సుధాకర్ మాస్కులు అడిగిన పాపానికి అతని చావుకు కారకులయ్యాయరని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో ఒక దళిత మహిళను ప్రేమ పేరుతో మోసం చేసి హత్య చేస్తే హంతకున్ని వైసిపి వారు కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు. వెటర్నరీ డాక్టర్ అచ్చన్నను అదే డిపార్ట్మెంట్ వారు హత్య చేస్తే హంతకులకు అండగా నిలిచారన్నారు. ఇసుక మాఫియా గురించి మాట్లాడినందుకు ఒక దళితునికి గుండు కొట్టించి అవమానించి వారి కుటుంబాన్ని అన్యాయం చేశారని తెలిపారు. అనంతబాబు తన డ్రైవర్ అయిన సుబ్రమణ్యంను హత్య చేసి జైలు జీవితం గడిపి బయటికి వచ్చిన హంతకుడిని ఊరేగించడమే కాక ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి మాదిగల ఆత్మగౌరవాన్ని కించపరిచిన జగన్మోహన్ రెడ్డి పై మాదిగల ఆగ్రహంతో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామని చెప్పారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నామని పేర్కొన్నారు. పరిశ్రమలు లేకుండా చేసి నిరుద్యోగ సమస్యను పెంచి దళితులకు స్వయం ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. ఏడుసార్లు విద్యుత్, మూడు సార్లు ఆర్‌టిసి ఛార్జీలు పెంచేశారని పేర్కొన్నారు. మద్యం ఆదాయాన్ని ప్రభుత్వానికి చూపకుండా తన సొంత ఖజానాకు మళ్లించుకుంటున్నటప్రస్తుతం రాజంపేట, రాయచోటి నియోజకవర్గాలలో తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీ చేస్తున్నటువంటి ఎస్.బాలసుబ్రమణ్యం, ఎం.రాంప్రసాద్‌రెడ్డిలను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె, గాలివీడు సంబేపల్లి, చిన్నమండెం, వీరబల్లి, రామాపురం అధ్యక్షులు ఆంజనేయులు, సాంబశివ, చిన్నప్ప, దిబ్బల ఆంజనేయులు, నరసింహులు, దర్బార్, ముఖ్య నాయకులు బి వెంకటరమణ, వండాడి రమణ, రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి : ఒకరు మృతి

- 8 మందికి గాయాలు

ప్రజాశక్తి - వేంపల్లె

చంద్రఓబుల్ రెడ్డి (ఫైల్‌ఫోటో)

మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకొంది. పుల్లయ్యగారి చంద్ర ఓబుల్‌రెడ్డి (45) అనే వ్యక్తి మృతి చెందగా.. మరో 8 మంది గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్లితే.. శ్రీరామ నవమి సందర్భంగా రామిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీరాముని విగ్రహ ఉత్సవం చేపట్టారు. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు గ్రామోత్సం సమయంలో ఇనుముతో చేసిన హనుమంతుడి విగ్రహానికి విద్యుత్ తీగలు తగిలాయి. హనుమంతుడి విగ్రహాన్ని పట్టుకొని ఉన్న వ్యక్తులు విద్యు దాఘాతానికి గురై కింద పడ్డారు. వీరిలో చంద్రఓబుల్‌రెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన వారిని పులి వెందులలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిం చారు. దీంతో రామిరెడ్డిపల్లిలో విషాదఛాయలు అలుము కున్నాయి. గాయపడిన వారిని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసిపి నేతలు సతీష్‌కుమార్‌రెడ్డి, సిఎం బావమర్ది డాక్టర్ ఇసి దినేష్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్‌వలి, పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పులివెందులలోని ఆసుపత్రిలో పరామ ర్శించారు. చంద్రఓబుల్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి జరిగిన ఘటనపై అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం :ఎంపీ

పులివెందుల టౌన్ : శ్రీరాముల నవమి పండుగ రోజు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేంపల్లి మండలం రామి రెడ్డిపల్లి గ్రామంలో శ్రీరాముల గ్రామోత్సవం నిర్వహిస్తుండగా గురువారం తెల్లవారుజామున ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చంద్రఓబుల్‌రెడ్డి మృతి చెందగా కొందరు గాయపడ్డారు. వారిని ఎంపీ పులివెందుల ఏరియా ఆస్పత్రిలో పరామర్శించారు. కార్యక్రమంలో వెంపల్లె జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, నాయకులు చంద్రఓబుల్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

పులివెందుల ఏరియా ఆస్పత్రిలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎంపీ అవినాష్

దంతాల శుభ్రతపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నోరు, దంతాల శుభ్రత..ఆరోగ్యానికి భద్రత

ప్రజాశక్తి-కలకడ

నోరు దంతాల శుభ్రత ఆరోగ్యానికి ఎంతో భద్రతని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జవహర్‌బాబు పేర్కొన్నారు. గురువారం గ్రామంలోని పాఠశాలలో దంత వైద్యులు డాక్టర్ సుభాషినితో కలసి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం విద్యార్థులకు నోరు, దంతాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ రోజూ ఉదయం, రాత్రి దంతాలను పేస్టుతో బ్రష్ చేసుకోవాలని ఏ ఆహారం తిన్నా నీటితో నోటిని పుక్కలించుకోవాలని తెలిపారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయించు కోవాలని చిగుళ్ల వాపు,చిగుళ్ల నుండి రక్తం కారడం,పుచ్చు పన్ను, నోటి దుర్వాసన వంటి వాటిని గుర్తించి ఎప్పటికప్పుడు చికిత్స పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి జయరామయ్య, పబ్లిక్ హెల్త్ నర్స్ సుబ్బరత్న, పర్యవేక్షకులు బండి రెడ్డెమ్మ, ఎఎన్ఎం వాణి , రేష్మ బేగం పాల్గొన్నారు.

ఎంపిడిఒకు రాజీనామా పత్రాలను అందిస్తున్న వాలంటీర్లు

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాచవేటివారి పల్లె, రెడ్డివారిపల్లె, తవళం గ్రామాలలో పనిచేస్తున్న వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ షాలెట్‌కు రాచవేటివారిపల్లె-14, రెడ్డి వారిపల్లె-5, తవళం-5, మొత్తం 24 మంది వాలంటీర్లు కలసి తమ రాజీనామా పత్రాన్ని పంచాయతీ కార్యదర్శిలు మారెప్ప, వెంకటరమణారెడ్డిల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చిన ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేశారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు నిష్పక్షపాతంగా అందించినట్లు తెలిపారు. సామాజిక పింఛన్లను పింఛనుదారులకు ప్రతినెలా తలుపు తట్టి పంపిణీ చేశామని గుర్తు చేశారు. నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేసిన తమను ఎన్నికల సమయంలో కనీసం పింఛన్‌దారులకు పంపిణీ చేయడానికి కూడా వీళ్లులేదనడం, తమను ఎంతగానో క్షోభకు గురిచేసిందని అన్నారు.ఎన్నికల ప్రచారంలో వైసిపి ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు. ఎంపిడిఒ షాలెట్ మాట్లాడుతూ మండలంలో 171 మంది వాలంటీర్లు పనిచేస్తుండగా ఇప్పటివరకు రాచవేటవారిపల్లె, రెడ్డివారిపల్లె, తవళం గ్రామాల నుంచి 30 మంది వాలంటీర్లు ఉద్యో గానికి రాజీ నామా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శిలు మారెప్ప, వెంకటరమణారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు. **గాలివీడు :** మండలంలోని అరవీడు, నూలివీడు, గరుగుపల్లి గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ వాలంటీర్లు రాజీనామాలు సమ ర్పించినట్లు ఎంపిడిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలో 16 సచివాలయాల్లో వాలంటీర్లు పనిచేస్తున్నారని తెలిపారు.

టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఊటుకూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీనరసయ్య గురువారం ఆయన అనుచరులతో కలిసి ఏ బి చంద్రారెడ్డి గార్డెన్స్‌లో అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సమక్షంలో టిడిపిలో చేరారు. లక్ష్మీ నరసయ్యతో పాటు ఆయన తండ్రి ఎంఎల్.నారాయణకు సుగవాసి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి ఎన్‌డిఎ కూటమితోనే సాధ్యమని, కూటమి విధి విధానాలు నచ్చి పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో బాల నరసయ్య, పెంచలయ్య, సాంబశివ, బి.శివ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో రాంప్రసాద్‌రెడ్డి

ఆదరించండి..అభివృద్ధి చేస్తా :'మండిపల్లి'

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఒకసారి ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని రాయచోటి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పందిళ్ళపల్లె గ్రామంలోని సోమలవారిపల్లె, రాచపల్లి, దళితవాడ, తాటి మేకల పల్లె, దిండుపల్లె, కొక్కింటి వాండ్లపల్లె, కుప్పమాండ్లపల్లెలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇవ్వాలని రాయచోటి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని అన్నారు. రాయచోటి నియోజకవర్గ ప్రజా,సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని అన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్ళు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు అందిస్తారని చెప్పారు. నిరుద్యోగులకు అండగా ఉండి నెలకురూ.3వేలు నిరుద్యోగ భృతి, వృద్ధులకు నెలకు రూ.4వేలు పింఛన్‌ను అందిస్తామని చెప్పారు. అవినీతి లేని పాలన కోసం తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి

- విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఆత్మహత్యల పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు, ఎస్‌ఎఫ్‌ఐ, టిఎన్‌ఎస్‌ఎఫ్, ఎబి విపి విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహ, టిఎన్‌ఎస్‌శ్రీప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మల్లికార్జున మాట్లాడుతూ అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన రినామహంక్ ఆత్మహత్య గానీ, గతంలో జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలపై యాజ మాన్యం ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన లేదని అన్నారు. కళాశాలలో విద్యార్థులపై ఫీజులు వేదింపులపై, హాస్టల్లో జరుగుతున్న పరిస్థితులపై విద్యార్థి సంఘాల నాయకులు ఇప్పటికే సమాచారాన్ని సేకరించి వాటన్నిటిపై కరపత్రాల పంపిణీ చేపట్టి విద్యార్థులలో అవగాహన తీసుకొస్తామన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రాంగణంలోనూ, హాస్టల్లోనూ జరుగుతున్న కార్యక లాపాలన్నిటికీ కళాశాల యాజమాన్యం బాధ్యత వహిం చాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై క్షేత్రస్థాయి నుండి విచారణ జరిగే విధంగా భవిష్యత్తు ప్రణాళిక ప్రకారం అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో జరిగే ఫీజులు వేధింపులపై సంతకాల సేకరణ, పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టి యుజిసి కమిషనర్‌కు పిర్యాదు చేస్తామని తెలిపారు. ఆత్మహత్యల పై యాజమాన్యంపై విచారణ జరపాలని రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేస్తామన్నారు. యుజిసి ఇచ్చిన అన్నమాచార్య యూనివర్సిటీ హోదాను రద్దు చేయాలని యుజిసి చైర్మన్‌కు పోస్టుకార్డు ఉద్యమం, చలో అన్నమాచార్య కళాశాల, నిరవధిక నిరాహార దీక్ష వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్‌యుపట్టణ ఉపాధ్యక్షులు నితిన్ కుమార్, వివిధ విద్యార్థి సంఘ నాయకులు బ్రహ్మయ్య, భరత్, దిలీప్, శివమణి, రాజేష్, రవీంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

సంక్షేమ పాలన వైసిపితోనే సాధ్యం :'గడికోట'

ప్రజాశక్తి-గాలివీడు

ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్ కుమార్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమ పాలన వైసిపి తోనే సాధ్యమని ఎమ్మెగ్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డితో కలిసి గాలివీడులోని పెద్దూరు కస్పా నుంచి మెయిన్ రోడ్డు వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసిపికి అండగా నిలవాలని కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీనిచ్చిన పథకాలన్నీ 99శాతం అమలు చేశారని అన్నారు. అమ్మఒడి పథకంతో పేదలు తమ పిల్లలను చక్కగా చదివించుకుంటున్నారని అన్నారు. వృద్ధులకు 1వ తేదీ ఉదయాన్నే వాలంటీర్ల ద్వారా అందించి తన చిత్తశుద్ధిని నిరూపించు కున్నారని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా రూ.13,500లు అందించి ఆదుకుం టున్నారని అన్నారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూతతో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించారని అన్నారు. నవరత్నాల పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలు గులు నింపి రని అన్నారు. చంద్రబాబునాయడు అధికార దాహంతో జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. సిఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని అసత్య ప్రచారాలను చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పాలన కోసం మరోమారు వైసిపి ఆదరించి మరల జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్య ర్థిగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలు ఓటర్లకు అందుబాటులో ఉండాలి

బిఎల్‌ఒలతో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని బిఎల్‌ఒలు ఓటర్లకు అందు బాటు లో ఉండాలని తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురు వారం బిఎల్‌ఒలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సూచ నలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పోలింగ్ బూత్‌ల వారిగా ఓటలా జాబితాలో వారి పేర్లు, చిరునామా కచ్చితంగా ఉందో లేదో పరిశీలించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే ఓటర్ల సమస్యలు పరిష్క రించాలని తెలిపారు. కొత్తగా నమోదు అయిన ఓట్లు పాత ఓట్లను గమనించాలని చెప్పారు. ఉద్యోగస్తులు వేసే ఓట్లు పోస్టల్ బ్యాలెట్లు ఓట్లపై కూడా జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా బిఎల్‌ఒలు అందుబాటులో ఉండి జాగ్ర త్తగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిటి తిమ్మారెడ్డి, ఎఒ.మురళి, బిఎల్‌ఒలు రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శివయ్య, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

'మిట్స్'లో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 25, 26వ తేదీలలో జాతీయ స్థాయిలో టెక్నో - కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఆశ్వ 2024 కార్యక్రమాన్ని నిర్వహించినున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ కార్యాక్రమంలో భాగంగా గురువారం ఆటల పోటీలను ప్రారంభించామని తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీతో ఇతర క్రీడా పోటీలను ప్రారంభించామని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం క్రీడాకారులను ప్రిన్సిపల్ పరిచయం చేసుకుని టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపల్ యువరాజ్

వంద కుటుంబాలు వైసిపిలో చేరిక

పార్టీలో చేరిన వారితో రమేష్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని దప్పేపల్లి గ్రామం సర్పంచ్ కేశవయ్య, ఎంపిటిసి శ్రీరాములుతో పాటు వంద కుటుంబాల వారు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్ కుమార్‌రెడి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంబా బత్తిన రెడ్డయ్య, జడ్‌పిటిసి రమాదేవి పార్టీలో చేరిన వారికి కండవాలు కప్పి ఆహ్వానించారు. వైసిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు తాము ఆకర్షితులమై టిడిపిని వీడి వైసిపిలో చేరుతున్నట్లు వారు అన్నారు. ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీ మిథున్‌రెడ్డిని గేలిపించుకోవడానికి కృషి చేస్తామని అన్నారు. కొప్పల.నగముని, సతం ఓబులేసు, అప్పల. చెంచయ్య ,రామకృష్ణ, లక్ష్మయ్య,నాగముని, మున్నా, సబ్బారెడ్డి, ఉత్తన్న, మొద్దుల కృష్ణ, ముగి శ్రీరాములు, నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఆరెం చంద్ర, సుబ్బరాయుడు, ఓబులేసు, మూగి రమణ, ఆదెన్న, మునిశ్వామి,హరినాథ్, శేఖర, ఆదినారాయణ,వెలిగోటి సుబ్బరాయుడు, చిన్నయ్య, విశ్వనాథ, ఆది లు టిడిపిని వీడి వైఎస్ఆర్సిపి లో చేరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సిద్ధారెడ్డి, రవిరెడ్డి, శ్రీదర్‌రెడ్డి, రమేష్, రంగారెడ్డి, ధర్మారెడ్డి, ఓబులెసు,కధిరప్ప,రాజరెడ్డి పాల్గొన్నారు.

ఖాళీ బిందెలను చూపుతున్న గ్రామస్తులు

ప్రజల దాహం తీర్చడంలో అధికారులు విఫలం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని అనేక గ్రామాలలో ప్రజలు తాగునీరుతో ఇబ్బందులు పడుతు న్నారు. ప్రజలు దాహం తీర్చేందుకు ఆర్‌డ బ్ల్యూఎస్ అధికారులు విఫలమయ్యారని ఎపి దళిత మిత్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబు లేసు పేర్కొన్నారు. సోమవారం మండలం లోని కొత్తవడ్డేపల్లి గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్య గురించి పరిశీలించారు. మూడు సంవత్సరాలుగా గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు బోర్లు వేసినా అందులో నీరు రావడంలేదని గ్రామ ప్రజలు తెలిపారని అన్నారు. ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయమంటే నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రామాంజ నేయులు తెలిపారు. ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిం చాలని డిమాండ్ చేశారు.

రాజంపేట పార్లమెంటు సమన్వయకర్తగా 'యల్లటూరు'

రాజంపేట అర్బన్ : రాజంపేట జనసేన పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్తగా యల్ల టూరు శ్రీనివాసరాజును నియమిస్తూ గురు వారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలలో కూటమి నేతలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుం టూ పార్టీ అభివృద్ధికి దోహదపడాలని పవన్ కల్యాణ్ తనకు సూచించినట్లు శ్రీనివాసరాజు తెలిపారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

చిన్నమండెం : మండలంలోని 13 గ్రామ పంచాయతీల ఓటర్లు ఎలాంటి భయాం దోళనకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చిన్నమండెం ఎస్ఐ రమేష్‌బాబు గ్రామస్తులకు సూచించారు. మే 13న జరుగు పోలింగ్‌కు గ్రామాల్లో సమస్యలు రాకుండా శాంతి యుతంగా తమ ఓట్లు వినియోగించు కోవాలన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబానికి దోచుకోవడమే తెలుసు :'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు : నల్లారి కుటుంబానికి ప్రజలకు సేవ చేయడం, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించడం మాత్రమే తెలుసని, పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజలను, రైతులను వంచించి దోచుకోవడం మాత్రమే తెలుసని రాజంపేట ఎన్‌డిఎ కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురు వారం నాలుగు రోడ్ల కూడలిలో జరిగిన కూటమి బహిరంగ సభకు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ పెద్దిరెడ్డి కుటుంబాన్ని లక్ష్యం చేసుకుని ఘాటుగా విమర్శించారు. రాజకీయాలంటే ప్రజలను, రైతులను మోసం చేయడం, ప్రకృతి సంపదను దోచుకుని దాచుకోవడం కాదని, ప్రజలకు సేవ చేయడం అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డిలను ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో తిమ్మాపురం రఘునాథరెడ్డి, మల్లారపు సూర్య ప్రకాష్ నాయుడు, నల్లారి అమర్నాథ్ రెడ్డి స్థానిక టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

బాల గంగిరెడ్డి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కోటం గురువాయపల్లెలో బాల గంగిరెడ్డి జ్ఞాప కార్థం ఆయన కుమారులు గురువారం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. బాల గంగిరెడ్డి స్థానిక ఆర్ఇఎస్ఎస్వి జూని యర్ కళాశాలలో పనిచేసే వారు. వైసిపి డాక్టర్స్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పవన్ కుమార్‌రెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేశారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పరిశ్రమల వద్ద శుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు పొట్టిపాడు రోడ్డు దగ్గర ఉన్న పేపర్ ప్లేట్ పరిశ్రమలో అగ్నిప్రమాదాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడుతూ పరిశ్రమ దగ్గర పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరుగు ప్రదేశాలు గుర్తించి, అగ్గిరవ్వలు మిషనరీ బెల్టులు, పుల్లీస్, విద్యుత్ పరికరాల నుంచి రాలకుండా జాగ్రత్త వహించాలన్నారు. పరిశ్రమలో ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు ప్రథమంగా మెయిన్ స్విచ్ ఆఫ్ చేసిన తర్వాత సంబంధిత ఫైర్‌ను ఆర్పడానికి ప్రయత్నించాలని సూచించారు. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లు, తీగలపై అత్యవసర పరిస్థితుల్లో కార్బన్ డై ఆక్సైడ్ అగ్నిమాపక పరికరం వాడాలన్నారు. పోర్టబుల్ అగ్నిమాపక పరికరాలు వాడే విధానం ప్రయోగాత్మకంగా చూపించారు. అనంతరం కొర్రపాడురోడ్డు సర్కిల్లోని టివిఆర్ పెట్రోల్ బంకు సిబ్బందికి పోర్టబుల్ అగ్నిమాపక పరికరాలు వాడే విధానం, డీజిల్, పెట్రోల్ వాహనాల్లో నింపే సమయంలో వాహన ఇంజిన్ పూర్తిగా ఆఫ్ చేయాలన్నారు. పెట్రోల్ బంకులో సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదని సూచించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సీనియర్ లీడింగ్ ఫైర్‌మెన్ నారాయణరెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ శ్రీనివాసరెడ్డి, ఫైర్‌మెన్లు రాజశేఖర్ రెడ్డి, నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రావడం తథ్యం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఆ పార్టీ నాయకులు పేర్కొ న్నారు. గురువారం మండలంలోని చౌవారిపల్లె, నంద్యాలపల్లె, పైడిపాలెం గ్రామాల్లో పులివెందుల నియోజవర్గ ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సోదరులు మారెడ్డి జయభరత్ రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, కుమారుడు డాక్టర్ రామ్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల వారికి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఓటరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థి కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.

కాలేయం దెబ్బతింటే ప్రాణాంతక వ్యాధులు

నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా.. కాలేయ వ్యాధి నిపుణులు డాక్టర్ వై.హరీష్ కుమార్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రక్తంలోని విషపదార్థాలను తొలగించి మనిషిని ఆరోగ్యంగా ఉంచే లివర్ (కాలేయం) మద్యపానం సేవించడం వల్ల చెడిపోయి మృత్యువుకు దారి తీస్తుందని ఉదరకోశ, కాలేయ వ్యాధి నిపుణులు డాక్టర్ హరీష్‌కుమార్ తెలి పారు. శుక్రవారం ప్రపంచ లివర్ డే సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. శరీరంలోని ఇతర భాగాలతో పోలిస్తే దెబ్బతిన్న కణాలను తిరిగి అభివృద్ధి చేసుకోగల సామర్థ్యం ఒక్క కాలేయానికి మాత్రమే ఉంటుందన్నారు. మద్యపానంతోపాటు నీటి కాలుష్యం, ఆహార కాలుష్యం, రక్త మార్పిడి, ఉబ కాయం హెపటైటిస్-బి, హెపటైటిస్-సి, కొన్ని జన్యుపరమైన సమస్యలు తదితర కారణాల వల్ల కాలేయానికి వైరల్ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కాలేయ వ్యాధి వచ్చిన తర్వాత తగిన జాగ్రత్తలు తీసుకోలేకపోతే కాలేయం పూర్తిగా దెబ్బతిని ప్రాణాంతక వ్యాధులు దరచేరే అవకాశం ఉందన్నారు. ఆరోగ్యానికి అవసరమైన శక్తుల్ని గ్లైకోజైమ్‌ను, చక్కెర శాతాన్ని నిర్వహిస్తుంది. శరీర పనితీరుకు అవసరమైన ఆమ్లాలను, లవణాలను విడుదల చేస్తుంది. ఏదైనా గాయ మైనప్పుడు రక్తం గడ్డ కట్టించే ప్రోటీన్లను సైతం ఉత్పత్తి చేస్తుందన్నారు. జీర్ణక్రియలో చక్కగా సహాయ పడుతుందన్నారు. 70శాతం కాలేయం చెడిపోయినంత వరకు ఎలాంటి లక్షణాలు కనిపించకపోవడం కాలేయం ప్రత్యేకత అన్నారు. బరువు తగ్గడం, పచ్చకామెర్లు, జ్వరం, మూత్రం పచ్చగా రావడం, కళ్లు, చర్మం పసుపు రంగులోకి మారడం, కాళ్ల వాపు, పొట్ట ఉబ్బడం, వాంతులు, ఒక్కోసారి రక్తపు వాంతులు రావడం వ్యాధి లక్షణాలుగా డాక్టర్ వివరించారు. ఈ వ్యాధి రాకుండా నివారించేందుకు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. కొవ్వు పదార్థాలు తక్కువగా తీసుకోవాలన్నారు. గాలి, ఆహారం, నీరుతో వచ్చే ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉండాలన్నారు. శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలి. మద్యపానానికి దూరంగా ఉండాలన్నారు. క్రమం తప్పని వ్యాయామం చేయాలన్నారు. 70 శాతానికి మించి కాలేయం చెడిపోతే కాలేయాన్ని మార్పిడి చేయాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి సమయాల్లో హైదరాబాద్ నుండి స్థానికంగా ఉండే నాగలక్ష్మి ఆసుపత్రికి ప్రతి నెల మూడవ సోమవారం ఈ వ్యాధి నిపుణులు కౌన్సి లింగ్ చేసేందుకు వస్తుంటారన్నారు. ఈ వ్యాధి ముదిరితే ప్రభుత్వ సహకారం ఉంటుందని డాక్టర్ హరీష్‌కుమార్ తెలిపారు.

ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి

టిడిపి ప్రచార రథం ప్రారంభం

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి ప్రచార రథాన్ని పులివెందుల టిడిపి ఇన్‌చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారభించారు. వేంపల్లెకు చెందిన టిడిపి నేత సింగారెడ్డి రజనీకాంత్‌రెడ్డి (సూరి) ఎన్నికల్లో పార్టీ ప్రచారం కోసం సొంత ఖర్చులతో ఆటోతో ప్రచార రథాన్ని ఏర్పాటు చేశారు. తద్వారా ప్రచారం చేసేందుకు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్పీ జయరామిరెడ్డి జెండా ఊపారు. నెలపాటు ప్రచార రథం మండలం వ్యాప్తంగా తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయా లని కోరుతామని రజనీకాంత్ రెడ్డి చెప్పారు. టిడిపి గెలుపునకు తన సొంత ఖర్చులతో ప్రచార రథం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

వైసిపి చీకటి పాలనను తరమికొట్టండి

- డాక్టర్ మారెడ్డి సాహితీరెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ఆ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరుని కుమార్తెలు డాక్టర్ మారెడ్డి సాహితీరెడ్డి, మారెడ్డి మేఘనారెడ్డి, రవితేజరెడ్డి స్థానిక ఎస్‌బిఐ కాలనీ, హెచ్‌పి గ్యాస్, నారాయణ కాలేజి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో పులివెందుల ఎమ్మెల్యేగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి), కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి భుపేష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. చీకటి పాలన అంతం అవ్వాలంటే కచ్చితంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని తెలిపారు. ప్రచారంలో పులివెందుల మున్సిపాలిటీ టిడిపి నాయకులు, నల్లగారి భాస్కర్‌రెడ్డి మహబూబ్ బాషా, ఖాసీంవల్లి, లక్ష్మీదేవి, రమీజా, పీరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పుట్టా' ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కె.బుడ్డాయపల్లెకు చెందిన మల్లికార్జున, చెంద్రాయుడుతోపాటు వారి అనుచర వర్గం దాదాపు 50 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరారు. గురువారం మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా

చాపాడు : టిడిపిలో చేరిన రాజువారిపేట ప్రజలు

సుధాకర్ యాదవ్ వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

చాపాడు : మండల పరిధిలోని రాజువారిపేట, ఖాదర్ పల్లె గ్రామాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. రాజువారిపేటకు చెందిన వెన్నపూస చెన్న కిషోర్‌రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, పోలు అంకిరెడ్డి, కొండారెడ్డి, ఖాదర్ పల్లెకు చెందిన చింపర్తి ఫకృద్దీన్, సద్దాం పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షులు అన్నవరం సుధా కర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, టిడిపి నాయ కులు వేమారెడ్డి, గురివిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలోకి 10 కుటుంబాలు

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని కుమార కాల్వ, దళితవాడలో గురువారం మైనార్టీ నేత కరీముల్లా, భాస్కర్ రెడ్డి (ఎల్‌బిఆర్) ఎద్దుల చంద్ర, చంద్రమౌళి నాయుడు, మాజీ జడ్పీటీసీ రాధకృష్ణయ్య ఆధ్వర్యంలో రెడ్డి శంకర్, వెంకటసుబ్బయ్య, ఓడిఎం రమేష్, ఆలా భాస్కర్, శ్రీను, సత్తార్, గంగయ్య, పొలయ్య, రామయ్య, ఏసయ్యతోపాటు మరి కొందరు టిడిపిలో చేరారు. వీరికి టిడిపి ఇన్‌చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు టిడిపి పట్ల ఆకర్షణ అవుతున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వం చేపట్టే వ్యతిరేక విధానాలను నచ్చక టిడిపిలోకి వస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు తుపాకుల చంద్ర, మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి, నందా, మురళి, శ్రీరామిరెడ్డి, ప్రవీణ్, రామాంజనేయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో టిడిపిలో చేరిన వారితో నాయకులు

కాంగ్రెస్‌కు ఓటేయాలని ప్రచారం చేస్తున్న వైఎస్.సునీత

పులివెందులలో వైఎస్.సునీత ప్రచారం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పులివెందుల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీత, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి గురువారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని వినాయక స్వామి ఆలయంలో సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధిలో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి ఓటమి ధ్యేయంగా తాము ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు సునీత పేర్కొన్నారు. వైస్ షర్మిలను గెలిపిస్తే కడప ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు కూడా ఆమె ఎంతో మేలు చేస్తుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఎన్ శివప్రకాశ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి, వేలూరు శ్రీనివాసరెడ్డి, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేస్తామని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి నెల బ్యాంకు ఖాతాల్లో రూ.8,333 నేరుగా వేయనున్నట్లు తెలిపారు. సంవత్సరానికి రూ.1లక్ష చొప్పున అయిదేళ్లకు రూ.5 లక్షల వస్తాయన్నారు. తద్వారా మహిళాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని చెప్పారు. పేద కుటుంబాలు పేదరికం నుండి బయట పడుతారని చెప్పారు. జగన్ పాలనలో నవరత్నాలు నవ మోసాలుగా తయారైనట్లు తులసిరెడ్డి విమర్శించారు. రైతు భరోసా కింద ప్రతి రైతు కుటుంబానికి రూ.12,500 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక రూ.5000 కోత విధించారన్నారు. ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారిందని తెలిపారు. జలయజ్ఞం మూలన పడినట్లు చెప్పారు. 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పి 25 వేల ఇళ్లు కూడా నిర్మించలేదని తెలిపారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ లేదన్నారు. మద్యపాన నిషేధమని చెప్పి అమలు చేయలేదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి కోరారు.

వైసిపి హయాంలోనే అన్ని రంగాల అభ్యున్నతి : వీరశివారెడ్డి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

వైసిపి హయాంలోనే మండలం అన్ని రకాలా అభివృద్ధి సాధించిందని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌ఛార్జి వీర శివారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని హిమకుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి అన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు వచ్చేలా రూపకల్పన చేశారన్నారు. గతంలో అవ్వతాతలు పింఛన్ కోసం అనేక ఇబ్బందులు పడే వారిని, ప్రస్తుతం ఒకటో తారీకునే వాలంటీర్లు లబ్ధిదారుల తలుపు తట్టి ఉదయాన్నే పెన్షన్ డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటును కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కిషోర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రె పిల్లలు

కుక్కల దాడిలో 13 గొర్రె పిల్లలు మృతి

ప్రజాశక్తి - చక్రాయపేట

మండల కేంద్రంలోని చక్రాయపేటలో గురువారం మధ్యాహ్నం జరిగిన కుక్కలు దాడిలో 13 గొర్రె పిల్లలు మృతి చెందాయి. వివరాలిలా ఉన్నాయి.. స్థానికంగా ఉన్న బత్తల పుల్లయ్య కుమారుడు నాగ మల్లయ్య గొర్రెలను మేపుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఊరు బయట కల్లములో 13 గొర్రె పిల్లలను కలవంలో పెట్టి దినచర్యలో భాగంగా గొర్రెలను మేపుకొనుటకు వెళ్లాడు. ఆ కల్లంలో నాలుగు కుక్కలు దూరి గొర్రె పిల్లలపై దాడి చేయడంతో అవి చనిపోయాయి. దాదాపు లక్ష రూపాయలు నష్టం వాటిలినట్లు బాధితుడు నాగమల్లయ్య తెలిపారు. గొర్రెలను జీవనోపాధి చేసుకుంటున్న నాగమల్లయ్యకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని నల్లబల్లె గ్రామంలో గురువారం రాత్రి గడ్డివామికి నిప్పంటుకుని దగ్ధమైంది. పక్కనే ఉన్న మరో రెండు గడ్డివాములు అగ్నికి ఆహుతి కాకుండా స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. జమ్మలమడుగు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులుగా పోటీ చేయుచున్న వైయస్ జగన్మోహన్‌రెడ్డి, వైయస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం ఉదయం ఆయన పట్టణంలో వైసిపి తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన లబ్ధి వివరాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి జగన్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన లబ్ధికి సంబంధించిన వివరాలను ఆయా కుటుంబ సభ్యులకు వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో జగన్, అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, నాయకులు చంద్రశేఖర్ నాయుడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

చక్రాయపేట : మండలంలోని చెరువుకంపల్లె, కుమార కాలువ, గొల్లపల్లి దళితవాడల్లో చక్రాయపేట మండల వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి, రోహన్ నాగిరెడ్డి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వారికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొండారెడ్డి ప్రజలను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు చేయాలని కోరారు. జగనన్న, అవినాష్‌రెడ్డి గెలిస్తే అందరం బాగుంటామన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి జగనన్న ఆర్థికంగా పెద్ద ఎత్తున సాయం చేశారన్నారు. గతంలో మాయమాటలు చెప్పి అధికా రంలోకి వచ్చిన చంద్రబాబు పెద్ద మోసకారని, ప్రజలను ఎలా మోసం చేయాలో ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజుల రెడ్డి, సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, చెన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి, గంగిరెడ్డి, సుబ్బిరెడ్డి, మధు, సర్పచ్ హరి శేఖర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వేంపల్లె : మండలంలోని ముత్తుకూరు గ్రామంలో వైసిపి నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం ముత్తుకూరు గ్రామంలో వైఎస్ యువరాజ్ రెడ్డి, సతీష్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి ప్రజల దగ్గరకు వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. సిఎం జగన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు మంజూరు చేశారన్నారు. జగన్‌ను రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, తుపాకుల గంగిరెడ్డి, ముత్తుకూరు నాయకులు పాల్గొన్నారు.

కొట్టాల రోడ్డు పూర్తయ్యేదెన్నడో..!

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వివి కోటాలు-వడియ రాజుపేట గ్రామాల మధ్యలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు ఎప్పటికి పూర్తవుతుందోనని ఆయా గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. 11ఏళ్ల క్రితం ఈ మార్గాన రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే వివి కొట్టాల్ వద్ద రహదారి నిర్మాణంలో సమస్య ఏర్పడడంతో మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. మిగిలిన ప్రాంతాన్ని పూర్తిగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. కేవలం 50 మీటర్ల పొడవు మాత్రమే రోడ్డు నిర్మాణం ఆగిపోయి ఉంది. దీంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారింది. వర్షాకాలం పూర్తిగా ప్రయాణానికి వీలులేకుండా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ మార్గాన వివి కొట్టాలు, వడియ రాజుపేట, సోమాపురం, శ్రీరామ్ నగర్, ఎస్సీ కాలనీ, సిద్ధారెడ్డిపల్లె, నాగాయపల్లి, మొల్రాయపల్లి గ్రామాల ప్రజలు మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారి పైకి ప్రయాణిస్తుంటారు. కాబట్టి ఇప్పటికైనా ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వివి కొట్టాల్ వద్ద అసంపూర్తిగా ఉన్న రహదారి

ఎంపీపై పాట చిత్రీకరణ హర్షణీయం

పాట చిత్రీకరణను ప్రారంభిస్తున్న సతీష్‌రెడ్డి, రవికుమార్ రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై ఎన్నికలకు సంబంధించి పాట చిత్రీకరణ చేయడం హర్షణీయమని వైసిపి నేత సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నందిపల్లె గ్రామంలో సర్పంచ్ తనయుడు మారం శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాల్లో చేపట్టిన పాట చిత్రీకరణకు సతీష్‌కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిపై నందిపల్లి గ్రామంలో పాట చిత్రీకరణ చేపట్టడం సంతోషకరమన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి హయాంలో జిల్లాకు జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై పాట చిత్రీకరణ ఉంటుందని చెప్పారు. తెలుగు రాష్ట్రాలలోని ప్రఖ్యాత సింగర్ నల్గొండ గద్దర్ పాడిన పాటకు కడప బెంగళూరుకు చెందిన నృత్యకారులతో పాటను చిత్రీకరించనున్నట్లు తెలిపారు. నందిపల్లెకి చెందిన సర్పంచ్ తనయుడు మారం శ్రీకాంత్‌రెడ్డి నిర్మాతగా సిరి మీడియా బ్యానర్‌పై ఈ పాట చిత్రీకరణ సాగుతున్నట్లు తెలిపారు. నందిపల్లె గ్రామంలో పాట చిత్రీకరణ జరుగుతుండడంతో గ్రామస్తులు పాట చూడడానికి ఉత్సాహం చూపారని నిర్మాత శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. డ్యాన్స్ మాస్టర్లు ఇస్మాయిల్, అఖిల్ సారధ్యంలో పాట చిత్రీకరణ సాగుతున్నట్లు తెలిపారు. పాట చిత్రీకరణ ప్రారంభ కార్యక్రమంలో ఎంపిటిసి భారతి, కుప్పాలపల్లె వైసీపీ నేతలు సోమేశ్వర్‌రెడ్డి, రామశేఖర్‌రెడ్డి, మహేష్, సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

డబ్బు అడిగినట్లు నిరూపిస్తే నామినేషన్ వేయను

- మాజీ ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎమ్మెల్యే రాచమల్లు గడచిన కొద్దిరోజుల క్రితం టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఆర్యవైశ్య వర్తకుల నుండి డబ్బులు డిమాండ్ చేశారంటూ చేసిన ఆరోపణపై నంద్యాల వరదరాజుల రెడ్డి స్పందించారు. గురువారం సాయంత్రం నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో వరద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. గడిచిన 40 సంవత్సరాల తన రాజకీయ చరిత్రలో ఏనాడూ ఎవరిని డబ్బు డిమాండ్ చేయలేదని, తన రాజకీయ జీవితం ప్రొద్దుటూరు ప్రజలకు తెరిచిన పుస్తకమన్నారు. ఏ వర్తకుడిని తాను డబ్బు డిమాండ్ చేశానో రుజువు చేయగలిగితే ఈ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయనని సవాల్ విసిరారు. నియోజకవర్గ ప్రజలు తన పాలనను కోరుకుంటున్నారని, అందువల్లనే ఐవీఆర్ఎస్ ద్వారా 74 శాతం మంది ప్రజలు తనకు మద్దతు తెలిపారన్నారు. దీన్ని గుర్తించిన టిడిపి అధిష్టానం తనకు టికెట్ ఖరారు చేసిందని చెప్పారు. తాను కానీ తన కుమారుడు నంద్యాల కొండారెడ్డి గానీ ఎక్కడా అవినీతికి పాల్పడలేదన్నారు. తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన ప్రొద్దుటూరు ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనన్నారు. నియోజకవర్గ ప్రజలే తన ప్రాణమని వరద తెలిపారు. ఎల్లవేళలా ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉంటానని, కాబట్టే ప్రజలు తనను కోరుకుంటున్నారన్నారు. ఏనాడు ఎమ్మెల్యే రాచమల్లు ప్రజలకు అందుబాటులో లేరని విమర్శించారు. తన దగ్గర డబ్బు లేకపోయినప్పటికీ ఈ దఫా ఎన్నికలలో ప్రజలు తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేస్తూ, నైతికంగా ప్రజలు ఎమ్మెల్యేగా రాచమల్లును ఎన్నుకునే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఇటు నియోజకవర్గంలోనూ, అటు రాష్ట్రంలోనూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రానుందని తెలిపారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

వేంపల్లె : సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేయాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామ మునిరెడ్డి కోరారు. గురువారం సాయంత్రం మండలంలోని తాళ్ళపల్లె, మల్లెపల్లె గ్రామంలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, ఎస్పీ జయరామిరెడ్డి, బాలస్వామిరెడ్డి, జయచంద్రారెడ్డి, ముల్లంగి సుధాకర్ రెడ్డి, నాయక్, తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, ఆర్‌వి రమేష్, పూల అల్లాబకష్, రెడ్డి కిషోర్, మహబూబ్ షరీఫ్, గొటూరు నాగభూషణం, పాపిరెడ్డి, ఈశ్వరయ్య, వెంకటయ్య, రజనీ కాంత్ రెడ్డి, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, జబిబుల్లా, వేమ కుమార్, రమణ, ఆది, వెంకట స్వామి, గోగుల మల్లికార్జున, మారుతి, వెల్డింగ్ బాషా, పిపి చెంద్రాయుడు పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలన దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా ఉందని జమ్మలమడుగు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గూడెం చెరువు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సుధీర్‌రెడ్డి ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమయ్యారు. జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి జగనన్న అవకాశం కల్పించారని, మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానన్నారు. ప్రతి ఒక్కరు తనకు, ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గూడెంచెరువు సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, భర్త వెంకట రమణ, నాగేశ్వర రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీదేవి, పాల శంకర్, సంజీవ్ రాయుడు, డాక్టర్ ఆగస్టీన్ రాజు, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు, బడిగించాల చంద్రమౌళి పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో టిడిపి నాయకులు

వివేకానంద నగర్‌లో పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రూరల్ పరిధి కొత్తపల్లి పంచాయతీ వివేకానంద నగర్‌లో టిడిపి యువ నాయకులు బత్తల సుమంత్, లారీ గంగాధర్ ఆధ్వర్యంలో టిడిపిలోకి మాజీ ఎంపీటీసీ తిప్పిరెడ్డిపల్లె నడిపి దస్తగిరి, ఆయన అనుచరులు పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ శివచంద్రారెడ్డి వివేకానంద కాలనీలోని పలువురికి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటు నియోజకవర్గం, ఇటు రాష్ట్రంలోనూ టిడిపి విజయం సాధిస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. విజన్ గల నాయకుడు చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అవినీతి పాలన అంతమవుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బద్వేల్ వాసు, చిలకల కృష్ణారెడ్డి, వెల్లాల భాస్కర్, సాకం నాగేశ్వర్‌రెడ్డి, నంగనూరుపల్లె నగేష్, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్, మునీర్ పాల్గొనగా, పార్టీలో చేరిన వారిలో జింక రమణమూర్తి, చిన్న దస్తగిరి, కిషోర్, మునయ్య, కె రాజా, రాము, చిన్నగిరి, చిన్నప్ప, లక్ష్మణ్, చిన్న దస్తగిరి, శీను, సుధాకర్, బషీర్, నారాయణ ఆచారి, బాలచంద్ర, సునీల్ ఉన్నారు.

దువ్వూరు : మండలంలోని చిన్నసింగన పల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికలలో భాగంగా తమ ప్రభుత్వం అందించనున్న పలు పథకాల గురించి మహిళలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలోని కె.సుగుమంచిపల్లి, జోగాపురం, బుక్కపట్నం, దొరువు, బొమ్మేపల్లి గ్రామాలలో చెదిపిరాళ్ల శివనారాయణరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఎన్‌డిఎ కూటమి మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. మళ్లీ అభివృద్ధి పరుగులు పెట్టాలంటే ఎన్‌డిఎ కూటమి అధికారం చేపట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులైన చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, సి.ఆది నారాయణరెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు పద్మజ, గోరిశెట్టి బాబు, బిజెపి, జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి- రాయచోటి

అబ్బవరం పంచాయతీ పరిధిలోని దిగువ అబ్బవరం హరిజనవాడ, ఇందుకూరుపల్లె, అబ్బవరం, మున్సిపాలిటీ పరిధిలోని ఆవుల ఆవుల వాళ్ళ పల్లె, మాసాపేట రెడ్డివారిపల్లెలోలకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్.అల్లా బకష్ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి, రాష్ట్రానికి గతంలో అందించిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరిస్తూ, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే అభివృద్ధి, సంక్షేమం గురించి వివరిస్తూ గురువారం ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన తొమ్మిది గ్యారెంటీల గురించి తెలియజేశారు. మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం రూ. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర లభిస్తారని చెప్పారు. మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా రూ. 30 లక్షలు రాష్ట్ర ద్వారా 2.25 లక్షలు ఉద్యోగాలు, పది సంవత్సరాలు గ్యారెంటీ ప్రత్యేక హోదా,ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం రూ. 4 వందల, ఇల్లు లేని వారికి రూ. ఐదు లక్షలతో కట్టి ఇస్తామని చెప్పారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలు పింఛను, కెజిటు, పీజీ వరకు ఉచిత విద్య కల్పిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా ఎస్సీ అధ్యక్షుడు మంజునాథ, డి సి సి జనర్ సెక్రెటరీ అమీర్ బాష, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ బాష, రాయచోటి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు యువత అధికార ప్రతినిధిగా సింగన పరశురాం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధిగా రాజంపేట మండలం, మిట్టమీద పల్లి గ్రామపంచాయతీ, సింగనవారిపల్లెకు చెందిన సింగన పరశురాంను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలుగు యువత అధికార ప్రతినిధి పరశురాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు తన మీద నమ్మకముతో ఇచ్చిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక అవసరాల పిల్లలను ప్రోత్సహించాలి : డిఇఒ

ప్రజాశక్తి - రాయచోటి : విద్యలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కృత్యాలపై ఒక్కరోజు ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సమ్మిళిత విద్య ద్వారా పొందే లాభాల గురించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మన రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులు డిజిటల్ విద్య ద్వారా పదవ తరగతి పరీక్షలలో కూడా ప్రావీణ్యం కనబరుస్తున్నారని చెప్పారు. ప్రతి మండలంలో ఉన్న భవిత కేంద్రాలు, ఐఇఆర్‌పిలు, హైస్కూళ్లల్లో ఉన్న ప్రత్యేక స్కూల్ అసిస్టెంట్లందరికీ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PILER

S.O.P.No. 02 of 2024

1. Kuppam Hema Reddy
2. Kuppam Sandhya Reddy
3. Kuppam Sravani

Petitioners 1 to 3 are represented by their Special Power of Attorney Peddamallu RajaGopal Reddy.

...Petitioners

Vs

Indian Bank, Vayalpad Branch, represented by the Branch Manager.

...Respondent

జనరల్ నోటీసు

పై కనిన S.O.P.No.02 of 2024 నందు పిటిషనర్ల తల్లిగారైన పి.వి.రమణమ్మ గారు క్రింద షెడ్యూలులో కనబరచిన ఆస్తి విషయమై వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయమని పిటిషనర్లు పై కోర్టు నందు కోరి ఉన్నారు. ఈ విషయమై ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో, తేది: 03.05.2024 ఉదయం గం.10.30 నిమిషములకు పై కోర్టు ఎదుట హాజరై వారి యొక్క అభ్యంతరములు తెలుపువలెను. అట్లు లేని యెడల సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిపై పిటిషనర్లకు వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయబడును.

SCHEDULE

1. To Release two Gold bangles, two Gold chains weighing gross weight 72.4 grams net weight 64.000 grams under A/c No.6887045187, J.L.No. 6675 in Indian Bank, Vayalpad Branch stands in the name of P.V.Ramanamma.

//By Order of the Court//

P.V.RAMANA REDDY
Advocate,
PILER.

IN THE COURT OF TIIE HON'BLE ADDIDONAL SENIOR CIVIL JUDGE, KADAPA.

l.P. No.13/2024

Gagguturi Reddy Basha, S/o G.Valli Saheb. Hindu, aged about 44 years, Business, residing at Door No.l /1745-3, Yerramukka Palli, Kadapa City and District. **...Petitioners**

Vs

1. Malligalla.Raja S/o M.Basha, Hindu. aged about 30 years. Business. Residing at Door No.97/275. Mulavanka, Utukuru Village. Chinthakomma Dinne Mandal. Kadapa Disrtict. Cel1: 3930337726.
2. B.Rajamma W/o B.Narayana Reddy, Hindu, aged about 60 years, House wife, residing at D.No.1-10, Near Pavani theatre, Galiveedu Town and Mandal, Annamaiah District. Cell. 9581793296.
3. Mittapalli Yanka Reddy @ Venkata Reddy S/o Ramana Reddy, aged about 65 years, Hindu. Business. residing at D.No.1/95, Papi Reddy Palli village, Thumgunta. Galiveedu Mandala, Annamaiah District.Cell.9014080759.
4. Shaik.Mahaboob Basha S/o S.Akula Buden Saheb, aged about 45 years. Muslim. residing at D.No.2/15. Thumgunta Village. GaliVeedu Mandal, Annamaiah District.9381209696.
5. Pennabadi Prameela, W/o P.Rami Reddy. aged about 55 years. business. residing at D.No.5/366, Ravindra Nagar, Galiveedu Town and Mandal. Annamaiah District.

...Respondents

NOTICE

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన కనబర్చిన పిటిషనరు, రెస్పాండెంట్స్ అయిన మీపై I.P.No. 13/2024 అను దావాను మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టు, కడప నందు ఫైనల్ చేసియున్నారు. పైన కనపరచిన దావా యొక్క వాయిదా 6వ తేదీ, మే నెల, 2024వ సంవత్సరం కలదు. కావున ఆ తేదీ మీరు కానీ, మీ తరపు న్యాయవాది కానీ సదరు మహారాజశ్రీ కోర్టు నందు హాజరు కాగలరు. అట్లు హాజరు కాని యెడల మహారాజశ్రీ కోర్టు ద్వారా పరోక్షంగా ఎక్స్‌పార్టీ చేయబడును.

వాయిదా తేదీ: 06.05.2024.

బి.సురేష్‌కుమార్,M.A., B.L.
పిటిషనర్ తరపు న్యాయవాది, కడప.
సెల్: 9490551175.

పాస్‌పోర్ట్ పోయినది

గొంగల రెడ్డి ప్రశాంతి, తండ్రి: గొంగల రెడ్డి రామి రెడ్డి, డోర్ నంబర్: 3-250-13-1, శివాజీ నగర్, మదనపల్లి, ఆంధ్ర ప్రదేశ్ అనే అడ్రస్‌తో కలిగిన నా పాస్‌పోర్ట్ నెం: **L8758421**, 20-03-2024 న మదనపల్లె ఆర్టీసీ బస్‌స్టాండ్ పరిసరాలలో పోయినది. కావున దొరికిన వారు, క్రింది నంబర్‌కు తెలపగలరు.

మొబైల్ నెం: 9741676223.

మహారాజశ్రీ జమ్మలమడుగు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

E.P.No. 63 / 2019
O.S.No. 18 / 2019

లక్కిరెడ్డి శివరామ కృష్ణారెడ్డి తండ్రి, బాలీశ్వర్ రెడ్డి, వయసు 65 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, డోర్ నెంబర్ 1, గొట్లూరు గ్రామం, చాగలమరి మండలం, కర్నూలు జిల్లా.

...పిటిషనర్

లక్కిరెడ్డి జయరామకృష్ణారెడ్డి, తండ్రి పెద్ద లక్కిరెడ్డి, వయసు 40 సంవత్సరాలు, వ్యవసాయం, ఎన్ కొట్టాలపల్లి గ్రామం, పెద్దముడియం మండలం, వైయస్సార్ కడప జిల్లా.

...రెస్పాండెంట్

నోటీసు (ఆర్డర్ 21 రూలు 54 ఆఫ్ సిపిసి)

ఇందుమూలముగా నీకు తెలియజేయడమేమనగా పిటీషనర్ డిక్రీ బాకీ రాబట్టుకోవడానికి రెస్పాండెంట్ అయిన నీ యొక్క క్రింది షెడ్యూలు దాఖల భూమిని జప్తి కోరుచూ దాఖలు చేసిన పిటిషన్ 30-4-2024 తేదీకి వాయిదా ఉన్నందున, ఇందుకు నీకు ఏమైనా ఆక్షేపనలు ఉన్న ఎడల పై తేదీన రాజశ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు హాజరై తెలుపగలరు. లేనంతట విషయం నీ పరోక్షంలో తీర్మానించబడును.

షెడ్యూలు

వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు సబ్ డిస్ట్రిక్ట్‌లోని నెమలిదిన్నె గ్రామ పొలం పెద్దమోడియం మండలంలోని భూమి వివరాలు సర్వేనెంబర్ 421/14 P1, విస్తీర్ణం ఏ 1.80 సెంట్లు.దిక్కులు తూర్పు గోపిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి భూమి, పడమట లక్కిరెడ్డి సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి భూమి, దక్షిణం లక్కిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి భూమి కలదు. మార్కెట్ విలువ లేదా పిటీషనర్ విలువ ఎకరం లక్ష రూపాయలు.

వాయిదా తేదీ: 30.4.2024

//కోర్టు ఉత్తర్వుల మేరకు//

ఎంఎస్ చంద్రశేఖర్ రెడ్డి
పిటిషన్ తరపు లాయర్, జమ్మలమడుగు.

పబ్లిక్ నోటీసు

జి.బాలసుబ్రమణ్యం, S/o జి.వెంకట్రామయ్య, డోర్‌నెం.7-115, గోసలకురవపల్లి, విటిసి చౌడేపల్లి, చిత్తూరు జిల్లా., ఎపి-517257 అను వారు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిలో నిర్మాణం కోసం లోన్ పొందడానికి నా క్లయింట్ చోళమండలం ఇన్వెస్ట్మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ Ltd., కదిరిలోని బ్రాంచ్ ఆఫీస్ వారిని సంప్రదించినట్లు సాధారణ ప్రజలకు ఈ క్రింది నోటీసును జారీ చేస్తున్నాను. 01-03-2023న చౌడేపల్లి బస్టాప్ ఆవరణలో ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు అంటే 3700/2006, 2148/2004 & 3070/1996, ఎస్ఆర్ఓ, పుంగనూరు అవి గల్లంతయ్యాయని, అయితే సదరు పత్రాలను కనుగొనే ప్రయత్నం చేశామని తెలిపారు. చౌడేపల్లి పీఎస్‌లో ఫిర్యాదు కూడా చేశాడు. దరఖాస్తు సంఖ్య-MLD012400414258, dt:29-03-2024.

కావున, ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిపై ఎవరైనా క్లెయిమ్, హక్కు (లేదా) అభ్యంతరం కలిగి ఉన్నారని, పోయిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.3700/2006, 2148/2004 & 3070/1996 (లేదా) కలిగి వున్న యెడల వారు దిగువ సంతకం చేసిన వ్యక్తికి లేదా నా క్లయింట్‌కు ఈ నోటీసు తేదీ నుండి ఏడు(7) రోజులలోపు డాక్యుమెంటరీ రుజువుతో ముందుకు రావలెను లేకుంటే దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిపై ఎటువంటి క్లెయిమ్‌లు (లేదా) అభ్యంతరాలు లేవని భావించబడుతుంది మరియు లావాదేవీ కొనసాగుతుంది అని అందరికి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

పైన పేర్కొన్న సమయం తర్వాత స్వీకరించిన క్లెయిమ్‌లు/అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోబడవు మరియు దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిపై నా క్లయింట్ హక్కుపై కట్టుబడి ఉండవు.

షెడ్యూల్

363 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం, ఖాళీ స్థలంతో పాటుగా, చిత్తూరు డివిజన్, పుంగనూరు సబ్ డివిజన్, చౌడేపల్లి మండలం గ్రామంలోని సర్వే నెం.95/6 పరిధిలో ఉంది. పంచాయతీ, 6వ బ్లాక్, గోస్లకురప్పల్లి రోడ్, నివాస ప్రాంతం సరిహద్దులుగా ఉంది:
తూర్పు: చౌడేపల్లి నుండి గడ్డంవారిపల్లి రోడ్డు, దక్షిణం: అగస్తీ స్థలం, పశ్చిమం: శ్రీరాము మునెప్ప స్థలం, ఉత్తరం: శ్రీరాము మునెప్ప స్థలం.

వరదం సత్యబాబు, B.Com., B.L.,
న్యాయవాది,
రెడ్డప్పనాయుడు కాలనీ, మదనపల్లె.
సెల్: 9441576999.

FORM C-7 DECLARATION
INDIAN NATIONAL CONGRESS PARTY

Information regarding individuals with pending, who have been selected as candidate, along with the reasons for such selection, as also as to why other individuals with-out criminal antecedents could not be selected as candidate.
(As per the Commission's directions issued in pursuance of the order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in contempt petition (C) No.2192 of 2018 in WP (C) No.538 of 2011.
Name of the Political Party : INDIAN NATIONAL CONGRESS PARTY
Name of Elections : GENERAL ELECTIONS TO ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Name of the State/UT : ANDHRA PRADESH
1. Name of Constituency : 126-KADAPA
2. Name of the Candidate : SYED SALAUDDIN

Sl.No.		Criminal Antecedents	
1	A	Name of the Offences	1. Sec.147, 148,323,447, 427,506, R/w 149 I.P.C 2. 188, 171-H IPC 3. 448, 353, r/w 34 IPC
2.	B	Case No.	1. Crime No.92/2023 of One Town P.S. Kadapa. 2. 170/2024 of One Town P.S.Kadapa 3. 310/2022 of One Town P.S.Kadapa
3	C	Name of the Court	1. The case is under investigation and no summons received till now. 2. The case is under investigation and no summons received till now. 3. Hon'ble 1st Additional JFCM Court, Kadapa, in C.C.No.1587/2023 shown as accused no3, no Charges framed till now. 4. Crl. P.No.2021/2023 High Court of A.P. Amaravathi, approached hon'ble high court of a.p. in Cr. No.92/2023 of One Town P.S.Kadapa for appropriate reliefs)
	D	Whether Charges have been framed or not	No Charges framed till now
	E	Date of Conviotion, if any	Not Applicable
	F	Details of Punishment undergone, if any	Not Applicable
	G	Any other information required to be given	Not Applicable
2		The reason for the selection of the candidate selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polis (not more than 100 words)	The Chosen Candidate is a Social Worker and has voluntarily done many social and welfare activities without any benefit only for the welfare of the general public and the choose n candidate is known to all in public as well as government circles. Highly reputed in all political circles for his dynamic and brilliant ideas in contributing for development. Active participant in all Indian National Congress Activities.
3		Reasons as to why other individuals without criminal achievements could not be selected as candidate (not more than 100 words)	Being an active party worker and social worker with the acceptability of all party cadre persons and bridge between being available for mitigating all requirements of the party cadre. Bold and Dynamically acceptable for all, resolved any difficulty situation with his time sense. A bold and dynamic leader capable of reaching public.

In the case of election to Council of State or States of election to Legislative Council of MLAs, mention the election concerned in place of the name of constituency.

Sd/- President, Indian National Congress Party-A.P. State

రథంపై ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

రమణీయం..రథోత్సవం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

శ్రీ పట్టాభిరామస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడి ఉత్సవర్లను శోభాయమానంగా అలంకరించి రథాన్ని అధిష్టించి తిరుమాఢవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. రథోత్సవం ముందు భక్తులు రామనామ స్మరణ, డప్పు వాయిద్యాలు, భజన బృందాలు, కోలాటాలు, సంకీర్తనల నడుమ కోలాహలంగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు అందించారు. అశేష సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి రథాన్ని తిరుమాడ వీధుల్లో విహరించి యథాస్థానానికి చేరిన తర్వాత స్వామివారిని తిరుచ్చిలోకి వేంచేపు చేసి హారతి ఇచ్చారు. అంతకుముందు వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, మొదటి గంట, శాత్తుమొర కార్యక్రమాలు భక్తులకు కనువిందు చేశాయి. రథోత్సవం అనంతరం స్వామివారికి స్నపన తిరుమంజనం, కైంకర్యములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, చింతల సాయిక్రిష్ణారెడ్డి, శ్రీయ రెడ్డి, కేశవ రెడ్డి, టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక బజారువీధికి చెందిన వాణి జువెలర్స్ అధినేత కువైట్ శంకరాచారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. అలాగే రథోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పట్టణంలోని పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక శ్రీ వాసవీ కల్యాణ మండపంలో లక్ష్మినారాయణ శెట్టి, స్థానిక గాంధీ బస్టాండ్ వద్ద శ్రీ సాయినాథ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే హరిమందిరం దగ్గర సహార ట్రస్ట్, ఎల్ఆర్‌వీధిలో రామిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, జ్యూస్ పంపిణీ చేశారు. రథోత్సవంలో ఎటువంటి అసాంఘీక సంఘటనలు చోటు చేసుకోకుండా వాల్మీకిపురం సీఐ పులిశేఖర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

అట్టహాసంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

తంబళ్లపల్లె అసెంబ్లీకి నామినేషన్ దాఖలు ద్వారకనాథ్‌రెడ్డి

రాజంపేట ఎంపీకి మిథున్‌రెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న తల్లి స్వర్ణలత

పీలేరు అసెంబ్లీకి నామినేషన్ దాఖలు చేస్తున్న కిషోర్‌కుమార్‌రెడ్డి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలో మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అట్టహాసంగా ప్రారంభమైనంది. కడప పార్లమెంట్‌కు రెండు, అసెంబ్లీకి తొమ్మిది, రాజంపేట పార్లమెంట్‌కు రెండు, అసెంబ్లీకి 8 నామినేషన్లు దాఖలయ్యాయి. బద్వేలు, పులివెందుల, కమలాపురం అసెంబ్లీలకు నామినేషన్లు దాఖలు కాలేదు.

ఎన్‌డిఎ అధికారంలోకొస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మైదుకూరు : 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మైదుకూరు అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా శెట్టిపల్లి రఘురామిరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్‌కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలలో సంక్షేమం, అభివృద్ధి జరిగి ఉంటే మమ్మల్ని ఆదరించండి అని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి ఎంతో చేశామని పాఠశాలలు నాడు నేడు కింద అభివృద్ధి జరిగాయని, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేశామన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్ నాలుగు శాతం తీసేస్తామని పేర్కొన్నారని గుర్తు చేశారు. ఒకవేళ ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇస్తే ఎస్సీ, బీసీ మైనారిటీలకు న్యాయం జరగదన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం నిధులను నీరు చెట్టుతో కోట్లు ఖర్చు చేశారు కానీ వైసీపీ ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించి అభివృద్ధి చేశామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీ బద్ధ శత్రువులని కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు వారి ఇద్దరినీ ఉపయోగించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే బరిలో..

జమ్మలమడుగు రూరల్ : ప్రజలకు సేవ చేసేందుకే స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నానని మాజీ ఎంపిపి అల్ల ప్రభావతి పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2024లో ఎమ్మెల్యే కావాలనే దృఢ సంకల్పంతో స్వచ్ఛందంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందు ఉంటానన్నారు. కార్యక్రమంలో ఆమె తనయుడు సాకేత్‌రెడ్డి పాల్గొన్నారు.

పీలేరులో 'నల్లారి' కుటుంబం నామినేషన్ దాఖలు

పీలేరు : పీలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ మద్దతు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తన నామినేషన్ పత్రాలను ఆర్ఓ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు సమర్పించారు. ఆయన సతీమణి నల్లారి తనుజారెడ్డి, కుమారుడు నల్లారి అమర్నాథ్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

రాజంపేటలో 'ఆకేపాటి' భారీ ర్యాలీ

రాజంపేట అర్బన్ : వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి ఆర్‌డిఒకార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావుకు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు, వైసిపి నాయకులు గంటా నరహరి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి, అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి తదితర ముఖ్య నాయకులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండు, ఆర్ఎస్ రోడ్డు మీదుగా ఆర్‌డిఓ కార్యాలయానికి ర్యాలీగా తరలి వెళ్లారు.

వైసిపి అభ్యర్థి కొరముట్ల నామినేషన్

రైల్వేకోడూరు: రైల్వేకోడూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రజలు తిరిగి వైసిపికే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొరముట్లతో పాటు వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమనవర్మ, చిట్వేలి వైసిపి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, లాయర్ సురేష్, శ్రీనివాసులురెడ్డి, సాయికిషోర్‌రెడ్డి, ఎల్.వి.మోహన్‌రెడ్డి, శివయ్య, పాల్గొన్నారు.

అట్టహాసంగా ద్వారకనాథ్‌రెడ్డి నామినేషన్

తంబళ్లపల్లి : పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఉదయాన్నే కుక్కరాజుపల్లె నుండి భారీ వాహన ర్యాలీతో కోటకొండ, దండువారిపల్లె, మట్టం, ఎద్దులవారిపల్లె, ఎర్రసానిపల్లె, రామిగానిపల్లె, బూదలవారిపల్లె మీదగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఈఆర్వో చాంబర్ కార్యాలయం వద్దకు చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం అభిమానులు కార్యకర్తలు కొలహలాలు ఊరేగింపుగా వెళ్లారు. అభిమానులు గజమాలతో పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

కోడూరు అసెంబ్లీకి నామినేష్ దాఖలు చేస్తున్న కొరముట్ల

జమ్మలమడుగు అసెంబ్లీకి ఆది తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న అరుణ

జమ్మలమడుగు అసెంబ్లీకి నామినేషన్ దాఖలు చేస్తున్న ప్రభావతి

ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి- రాయచోటి

మే 13న సాధారణ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికల నిర్వహణపై ఎస్‌పి కృష్ణారావుతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 2024 సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎంసిసి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. నోటిఫికేషన్ వచ్చినందున ఈనెల 25 వరకు నామినేషన్లు స్వీకరిం చామని చెప్పారు. ఏప్రిల్ 26న స్క్రూటినీ, 29న ఉపసం హరణ ఉంటుందన్నారు. ఏప్రిల్ 29 తర్వాత నియోజకవర్గాల వారీగా ఎంత మంది అభ్యర్థులు బరిలో ఉండేది తెలుస్తుందన్నారు. మొదటిరోజు నామినేషన్లకు సంబంధించి పార్లమెంటుకు రెండు, రాజంపేట అసెంబ్లీకి 2 నామినేషన్లు, మదనపల్లె-1, పీలేరు-4, కోడూరు 1, తంబళ్లపల్లె-1 నామినేషన్లు వచ్చారని వివరించారు. జిల్లాలో 14,21,196 మంది ఓటర్లున్నారని, 1609 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇవిఎం ర్యాండమైజేషన్ పూర్తి చేసి నియోజకవర్గాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు పకడ్బందీగా పంపామని తెలిపారు. జిల్లాల మొత్తంగా ఆరుగురు అబ్జర్వర్లు నియమించామని తెలిపారు. వీరిలో ఒకరు పార్లమెంట్ నియోజకవర్గానికి, రాయచోటి, రాజంపేట, కోడూరు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక అబ్జర్వర్ ఉంటారన్నారు. ఇంకొక జనరల్ అబ్జర్వర్ మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె మూడు నియోజకవర్గాలకు అబ్జర్వర్ ఉంటారన్నారు. మే 2లోగా పోస్టల్ బ్యాలెట్లు వస్తుందని 5 నుంచి 8వ తేదీ వరకు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 2.37 లక్షల ఎపిక్ కార్డులు పంపిణీ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఇప్పటికే రెండు లక్షలు పంపిణీ చేశామని తెపారు. అభ్యర్థుల వ్యయ పరిమితికి సంబంధించి ఎంపీ నియోజకవర్గానికి రూ. 95 లక్షలు, ఎమ్మెల్యే నియోజకవర్గానికి రూ. 40 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ పూర్తి సహాయ సహకారాలు అందజేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అభిషిక్త్ కిషోర్